అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

23 తులాల బంగారు నగలు, రూ.2 లక్షల నగదు, కారు, సెల్‌ఫోన్‌తోపాటు కెమెరా స్వాధీనం

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎల్బీనగర్ జోన్ డీసీపీ సీహెచ్ ప్రవీణ్ కుమార్

హయత్‌నగర్, జూలై 23: చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను హయత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 23 తులాల బంగారు నగలు, రూ. 2లక్షల నగదు, కారు, సెల్ ఫోన్, కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. మంగళ వారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ సీహెచ్.ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన షేక్ అజీజ్(38) ప్రైవేట్ ఉద్యోగి. ప్రస్తుతం అతడు విశాఖపట్నంలో ఉంటున్నాడు. ఈస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన పత్తివాడ లోవరాజు(30) ఆటో డ్రైవర్.

వీరిద్దరు కలిసి పలుచోట్ల దొంగతనాలు చేశారు. వీరిపై 50కి పైగా కేసులున్నాయి. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌కు కారులో వచ్చిన నిందితులు రాత్రి వేళల్లో కాలనీల్లో తిరుగుతూ.. తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి, ఇనుపరాడ్లతో తాళాలు పగులగొట్టి బంగారు నగలు, నగదు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. అజీజ్‌కు తోడుగా లోవరాజు కారులోనే ఉంటూ కాలనీ వాసుల కదలికలను గమనిస్తుంటాడు. జూన్ 27న హయత్‌నగర్ పరిధిలోని గ్రీన్ హోమ్స్ కాలనీలో రెక్కీ నిర్వహించారు. కారులో లోవరాజు ఉండగా.. అజీజ్ వేర్వేరు ఇండ్ల తాళాలు పగులగొట్టి రెండు తులాల బంగారు గొలుసులు, నెక్లెస్, 6 చిన్న గొలుసులు, బ్లాక్ బీడ్స్ చైన్ బ్రాస్‌లెట్, 2 పెయిర్ ఇయర్ రింగ్స్, 2 మాట్నీలు, కాసుల పేరు, 10 రింగులను బీరువాల్లో నుంచి ఎత్తుకెళ్లారు. జూలై 23న ఉదయం పెద్ద అంబర్‌పేట లోని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా.. అనుమానాస్పదంగా ఉన్న అజీజ్‌తోపాటు కారును స్వాధీనం చేసుకుని విచారించగా.. నేరాలను అంగీకరించాడు. అజీజ్‌కు సహకరించిన లోవరాజు కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, ఎస్‌ఐ కట్టా వెంకట్‌రెడ్డి, ఏఎస్‌ఐ పెంటారెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, ఉపేందర్, మహేశ్, సతీష్, గోపి, నాగార్జున, హర్షవర్ధన్‌రెడ్డి, లింగయ్య, హోంగార్డు శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'జనరల్ బదిలీలు ఆపాలి'

చిక్కడపల్లి, జూలై 23: వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు జి. రాంబాబు యాదవ్ అధ్వర్యంలో మంగళవారం జల మండలిలో జనరల్ బదిలీలను ఆపాలని కోరుతూ హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్ ఎండీ అశోక్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. జలమండలిలో బదిలీల ప్రక్రియను వెంటనే ఆపాలని, లేనిపక్షంలో ఎండీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో వర్షాల కారణంగా అత్యవసర పనుల కారణంగా జనరల్ బదిలీలు నిలిపివేశారని తెలిపారు. జలమండలి కూడా అత్యవసర సేవలనే అందిస్తున్నదని తెలిపారు. జలమండలిలో బదిలీలు ఎందుకు ఆపరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.నారాయణ, లక్ష్మీనారాయణ, జంగయ్య, ఉదయ్‌కుమార్, అంజయ్య, ప్రేమ్‌కుమార్, యాదగిరి, జి.శంకర్, వినయ్ కుమార్, షబీర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ

ఠాణాలలో మాధ్యమాల ఖాతాల క్యూఆర్ పోస్టర్లు విడుదల చేసిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూలై 23 (నమస్తే తెలంగాణ): సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీలతో కలిసి సామాజిక మాధ్యమాల అకౌంట్లకు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా రాచకొండ పోలీస్ ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల అకౌంట్లతో పాటు యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఠాణాలో ఉన్న రిసెప్షన్‌లో క్యూర్ కోడ్ పోస్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దానిని తమ సెల్‌ఫోన్ల ద్వారా స్కాన్ చేసి, నేరుగా కమిషనరేట్ సోషల్ మీడియా అకౌంట్లకు చేరుకోవచ్చన్నారు. అనంతరం సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చని సూచించారు. సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా డ్రగ్స్, సైబర్‌క్రైమ్ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రాచకొండ వాట్సాప్ కంట్రోల్ నంబర్ 8712662111 ద్వారా బాధితులు ఫిర్యాదు చేయవచ్చని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజేశ్ చంద్ర, ప్రవీణ్‌కుమార్, కరుణాకర్, అరవింద్ బాబు, శ్రీనివాస్, సునీతారెడ్డి, ఉషా విశ్వనాథ్, ఐటీసెల్ ఏసీపీ నరేందర్‌గౌడ్, ఇన్‌స్పెక్టర్ సుధాకర్, గట్టుమల్ల తదితరులు పాల్గొన్నారు.

అతి వేగం..ట్రిపుల్ రైడింగ్

డివైడర్‌ను ఢీకొట్టిన యువకుడి మృతి

ఖైరతాబాద్, జూలై 23 : అతి వేగం.. ట్రిపుల్ రైడింగ్ ఓ యువకుడి ప్రాణం తీసింది. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఏఎస్ఐ శ్రీరాములు కథనం ప్రకారం.. మలక్‌పేట అబ్దుల్‌నగర్‌కు చెందిన సోఫియన్ అహ్మద్ (20) పాన్‌షాప్‌లో పని చేస్తున్నాడు. సోమవారం మరో ఆరుగురు స్నేహితులతో కలిసి మూడు బైకులపై మెదక్‌కు వెళ్లారు. ఆథిల్ అనే వ్యక్తిని అక్కడ దింపి.. తిరుగు ప్రయాణమయ్యారు. సోఫియన్ అహ్మద్, మహ్మద్ సమీ, సయ్యద్ సైఫ్ ఒకే బైకుపై ట్రిపుల్ రైడింగ్‌గా వస్తున్నారు. మహ్మద్ తాహెర్ అలీ ఒక బైకు, సయ్యద్ నుమాన్, మహ్మద్ అహ్మద్ అలీ ఇద్దరు కలిసి ఒక బైకుపై బయలుదేరారు. ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా అతివేగంగా ప్రయాణించడంతో సోఫియన్ నడుపుతున్న వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడి తల, ఛాతి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సోఫియన్‌ను గాంధీలో చేర్పించగా, చికిత్స అందిస్తుండగానే చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఫార్మా కంపెనీలో పెట్టుబడులంటూ..

రూ.4.5 కోట్లు వసూలు చేసిన నిందితుడి అరెస్టు

సిటీబ్యూరో: ఫార్మా కంపెనీలో పెట్టుబడి పెడితే.. 10 శాతం లాభాలిస్తానంటూ నమ్మించి పలువురి నుంచి రూ. 4.5 కోట్లు వసూలు చేసి, మోసం చేసిన మెడికల్ డిస్ట్రిబ్యూటర్‌ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. బోరబండకు చెందిన మెడికల్ డిస్ట్రిబ్యూటర్ అజయ్‌కుమార్ ఫార్మా కంపెనీ పెట్టాలని ప్లాన్ చేశాడు. ఇందుకు కావలి శ్రీనివాస్‌తోపాటు మరో 35 మంది నుంచి కంపెనీ ఏర్పాటుకు రూ.4,49,30,000 పెట్టుబడిగా తీసుకున్నాడు. వారికి లాభాల్లో 10 శాతం వాటా ఇస్తానంటూ పత్రం రాసిచ్చాడు. 2020, మే నెలలో పెట్టుబడి పెట్టడంతో.. మొదట్లో కొన్ని రోజులు కొందరికి లాభాలిచ్చి అందరిలో నమ్మకం కలిగించాడు. చాలా మంది ఆకర్షితులై పెట్టుబడి పెట్టారు. రూ.4.5 కోట్లు వసూలు చేసినా.. కంపెనీ మాత్రం ఏర్పాటు చేయలేదు. ఎలాంటి లాభాలు ఇవ్వకపోవడంతో పాటు బిచాణా ఎత్తేశాడు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఏసీపీ మురళీ కృష్ణ నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేపట్టి నిందితుడు అజయ్ కుమార్‌ను అరెస్ట్ చేసింది.

నాడు బాధితురాలు..

లైంగికదాడి కేసులో భర్తకు 20 ఏండ్ల జైలు శిక్ష

నాంపల్లి కోర్టులు, జూలై 23 (నమస్తే తెలంగాణ): నాడు బాధితురాలు.. నేడు భార్య.. నేరం రుజువు కావడంతో న్యాయస్థానం భర్తకు జైలు శిక్ష విధించింది. భర్త జైలుకు వెళ్లడంతో ఆ యువతి ఆవేదన వర్ణనాతీతం. 2017లో మైనర్‌పై లైంగికదాడికి పాల్పడిన కేసులో ప్రవీణ్ (28)కు 20 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధిస్తూ హాకా భవన్ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి పి.పుష్పలత మంగళవారం సంచలన తీర్పును వెల్లడించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాఫర్ కథనం ప్రకారం.. సొంత మేనత్త కుమారుడైన నిందితుడు బాలికపై లైంగికదాడికి పాల్పడటంతో బాలిక గర్భం దాల్చింది. బాలిక ఈ విషయాన్ని తల్లిదండ్రులు, పెద్దలకు చెప్పినా వారు అంతగా పట్టించుకోలేదు. దీంతో ఆ బాలిక స్వయంగా కాచిగూడ పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేసింది. అప్పుడున్న ఏసీపీ లక్ష్మీనారాయణ సమక్షంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలిక గర్భానికి సంబంధించిన శాంపిల్స్‌ను సేకరించిన వైద్యులు.. డీఎన్ఏ పరీక్ష కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఫోరెన్సిక్ నివేదికతో పాటు గర్భానికి సంబంధించిన వైద్య పరీక్షల రిపోర్టుల మేరకు కేసు విచారణ 2022 నుంచి 2023 వరకు కొనసాగింది. ఇదిలా ఉండగా.. గత ఏప్రిల్ నెలలో వీరిద్దరు ఆర్యసమాజ్‌లో పెండ్లి చేసుకున్నారు. ఇరువురి కుటుంబాలకు చెందిన పెద్దలు వారి పెండ్లిని అంగీకరించడంతో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుని.. సాఫీగా జీవితాన్ని కొనసాగిస్తున్నారు. కాగా, లైంగిక దాడి కేసులో సుదీర్ఘ విచారణ చేపట్టిన కోర్టు డీఎన్ఏ రిపోర్టు ఆధారంగా బాలిక గర్భం దాల్చేందుకు నిందితుడే కారణమని గుర్తించింది. విచారణ సమయంలో సాక్షుల వాంగ్మూలం, ఆధారాల మేరకు నిందితుడికి శిక్ష పడింది. బాధితురాలికి రూ.4 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని కోర్టు తీర్పులో పేర్కొంది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. నిందితుడిని జైలుకు పంపుతున్న సమయంలో భార్యగా ఆమె పడుతున్న ఆవేదనను చూసిన అక్కడున్న వారు బాధను వ్యక్తం చేశారు.

నేరాల కట్టడికి చర్యలు : రైల్వే ఎస్పీ

అడ్డగుట్ట, జూలై 23: చోరీకి గురైన సెల్‌ఫోన్లను గుర్తించేందుకు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతున్నదని రైల్వే ఎస్పీ చందనా దీప్తి అన్నారు. ఇటీవల రైల్వేస్టేషన్, రైళ్లలో చోరీలకు గురైన, పోగొట్టుకున్న ప్రయాణికుల సెల్‌ఫోన్లను జీఆర్పీ పోలీసులు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. వాటిని తిరిగి సంబంధిత యజమానులకు మంగళవారం అప్పగించారు. రైల్వే ఎస్పీ చందనా దీప్తి వివరాలను వెల్లడించారు. సెల్‌ఫోన్ దొంగతనాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రైల్వే పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల రైల్వే ప్రయాణికులు పోగొట్టుకున్న రూ.21 లక్షల విలువజేసే 210 సెల్‌ఫోన్లను రెండు నెలల వ్యవధిలో గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

కొండాపూర్, జూలై 23 : నిర్లక్ష్యం, రాంగ్ రూట్‌లో ద్విచక్ర వాహనంపై వెళుతూ.. ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజు (26) జీఎస్ఎం మాల్‌లో కిచెన్ మేనేజర్‌గా, మనోజ్ (23) అదే హోటల్‌లో పని చేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత విధులు ముగించుకున్న ఇద్దరు ద్విచక్ర వాహనంపై చందానగర్‌లోని ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో జీఎస్ఎం మాల్ నుంచి రాంగ్‌రూట్‌లో అతివేగంగా వెళ్తుండగా, అదే సమయంలో చందానగర్ నుంచి మియాపూర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. రాజు సోదరుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చిన్నారిపై లైంగిక దాడి.. నిందితుడి అరెస్టు

శంషాబాద్ రూరల్, జూలై 23: నాలుగేండ్ల చిన్నారిపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని మంగళవారం ఆర్జీఐఏ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ బస్తీకి చెందిన నాలుగేండ్ల బాలికపై అక్కడే ఉంటున్న ఆంజనేయులు సోమవారం రాత్రి లైంగిక దాడికి పాల్పడ్డాడు. గుర్తించిన స్థానికులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేసి, మంగళవారం రిమాండ్‌కు తరలించారు. గాయపడిన చిన్నారిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.

ఉస్మానియాలో ఆగిన లిఫ్ట్

సుల్తాన్‌బజార్, జూలై 23: ఉస్మానియా దవాఖానలో లిఫ్ట్ ఆగిపోయింది. ఆ లిఫ్టులో ఉన్న వైద్యులు అరగంట పాటు ఇబ్బందులు పడ్డారు. కులీకుతుబ్షా భవనంలోని మూడో అంతస్థులోని ఐఎంసీ వద్ద ఉన్న లిఫ్ట్ సాంకేతిక కారణాల వల్ల మంగళవారం ఉదయం నుంచి సరిగ్గా పనిచేయడం లేదని సమాచారం. లిఫ్ట్ బాగానే ఉన్నట్టు భావించిన అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ పాండునాయక్, సీనియర్ వైద్యులు పావని, బాలాజీ, వెంకటేశ్వర్లు తదితరులు లిఫ్ట్‌లోకి ఎక్కి, స్టార్ట్ చేశారు. లిఫ్ట్ కొద్ది దూరం వెళ్లి.. ఆగిపోయింది. సుమారు అరగంట పాటు లిఫ్టు పని చేయలేదు. లోపల ఉన్న వైద్యులకు గాలి ఆడక ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న సిబ్బంది హుటాహుటిన లిఫ్ట్ వద్దకు చేరుకొని వైద్యులను బయటకు తీశారు. దీంతో వైద్యులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

లిఫ్టులో రోగులెక్కి ఉంటే..?

ఆగిపోయిన లిఫ్టులో వైద్యుల స్థానంలో సీరియస్ కండీషన్‌లో ఉన్న రోగులు ఎక్కి ఉంటే.. వారి పరిస్థితి ఏమిటని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. లిఫ్టులను రిపేర్ చేయించాలని ప్రజలు కోరారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

పీర్జాదిగూడ, జూలై 23: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మేడిపల్లి పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మోహన్ (26) నాచారంలో ఉంటూ ఎల్లక్షిషన్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం బైక్‌పై ఇంటి నుంచి మేడిపల్లి వైపు వెళ్తుండగా.. హన్మకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మేడిపల్లి వద్ద వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోహన్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మేడిపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేటర్ అమర్‌సింగ్ బీసీ కాదు.. కలెక్టర్‌కు ఫిర్యాదు

పీర్జాదిగూడ, జూలై 23: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ బీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు మంగళవారం మేడ్చల్ కలెక్టర్ గౌతమ్, బీసీ కమిషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. మహారాజుల వంశం అని పిలువబడే క్షత్రీయ, రాజ్‌పుత్ వంశానికి చెందిన కార్పొరేటర్ అమర్ సింగ్.. 2020లో బీసీగా తప్పుడు ధ్రువీకరణతో కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేశాడని, బీసీలకు దక్కాల్సిన సీటుపై అక్రమ మార్గంలో కార్పొరేటర్‌గా గెలిచిన అమర్‌సింగ్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

ఇద్దరి దొంగల అరెస్ట్

బండ్లగూడ, జూలై 23: జైలుకు వెళ్లినా బుద్ధి మారని ఇద్దరు దొంగలను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ వెల్లడించారు. నగర్‌కర్నూల్‌కు చెందిన మూడావత్ పాండు, మూడావత్ సేవ్య చైన్ స్నాచర్లు. ఇటీవల బుద్వేల్ బస్టాప్ వద్ద కిస్మత్‌పూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ మెడలోంచి ఇద్దరు దొంగలు గొలుసు తెంచుకుని పారిపోయారు. ఈ ఘటనలో సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో రాజేంద్రనగర్ డీఐ గిరిధర్, సీసీఎస్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు గత మూడేండ్లుగా రాజేంద్రనగర్ బుద్వేల్ బస్టాప్ వద్ద కాపుకాచి రాత్రి 7 గంటల నుంచి 8 గంటల మధ్యలో 4 చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. వీరిపై ఇప్పటి వరకు రాజేంద్రనగర్, శంషాబాద్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆరు కేసులు ఉన్నాయి. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఇప్పటికే అనేక నేరాలకు పాల్పడి జైలుకు కూడా వెళ్లినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 5, 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, వీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ.గజాల ప్లాట్, 20 మొక్కలతో, ఎర్రచందనం, మహగని. ఫ్రీ మెయింటెనెన్స్, 10 సం॥లలో లక్షల ఆదాయం. Cont: 8500664291. NT-325889

★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీటీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★Premium Residential Villa Plots for Sale Sadashivpet, Bhongiri, Meerkhanpet, Nandi Wanaparty. Call for more Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

PLOT FOR SALE

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ ప్లాట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

LAND FOR SALE

★మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకట్రాని థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

WANTED

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

CHANGE OF NAME

★I, SURASANI NANDINI, W/o. Surasani Mohan Reddy, D/o. Kotha Ramchandra Reddy, R/o. H.No. 1-37, Lemoor (V), Kandukur (M), R.R. Dist., T.S. have Changed My Name from KOTHA SRAVANTHI to SURASANI NANDINI. NT-326044

★I, M.NAVONAMMA @ P. NAVEENA, D/o. M.Venkateshwar Rao, M.A.,P.P.M., Principal, R/o. 16-11-577/121, Bharadwaja Complex, Gaddiannaram, DSNR, Hyd. have Changed My Name as P K NAVVINAH, W/o. P.Srinivasulu Reddy. NT-326296

★I, GUNJI NAGAVARAPAMMA, R/o. H.No. 8-12-96/S/61SP, Sri Ramana Colony, Karmanghat, Ranga Reddy Dist.-500 097. Changed My Name as "KOVURI LAXMI NAGAVARAPAMMA, W/o. Kovuri Ramanjaneyulu" for all purposes. NT-PB

★I, NIHARIKA ANKUR TRIVEDI, W/o. Ankur Trivedi, R/o. Flat No. 2408, Block 10, My Home Avatar, Puppalaguda have Changed My Name to NIHARIKA TRIVEDI. NT-36512

★I, SANGEETHA REDDY MEKALA, M/o. Mekala Shashank Reddy, R/o. H.No. 2-4-123/H/2, Padmavathi Colony, Uppal, Medchal-500 039, Telangana. I have Changed My Name as AKKANAPALLY SANGEETHA. NT-339542

★I, SARAJI SRISAILAM, R/o. 2-7, VTC: Chinaraval Palle, PO: Bhattugudem, District: Nalgonda, State: Andhra Pradesh, Pin Code: 508 126. Changed My Name from SHARAJI SRISAILAM to SARAJI SRISAILAM as per My Aadhar. NT-325898

NAME CHANGE

I VEMI REDDY PRASHANTHA KUMARI (Before Marriage & In all Educational Certificates) and KADUKUNTLA PRASHANTHI (After Marriage in AADHAR, PAN CARD & Voter Id Card), D/o VEMI REDDY BAL REDDY, W/o KADUKUNTLA MALLIKARJUN REDDY, aged about 46 years, Occupation: Business, R/o H.NO: 8-7-92/A/220,221/401, Sri Hari Hara Nilayam, Anupama Nagar Road No 7, Hastinapuram, Ranga Reddy District, Hyderabad - 500079, Telangana State, India

I further declare that VEMI REDDY PRASHANTHA KUMARI (Before Marriage) and KADUKUNTLA PRASHANTHI (After Marriage) both names belong to one and same i.e My Self.

CHANGE OF NAME

★I, SHAIKH KHALEEL, R/o. H.No. 14-20-156/5b/1, RK Society, Allapur, Borabanda, Hyderabad, Telangana, Pin-500 018, have Changed My Minor Daughter's Name from SHAIKH SANA SHAIKH KHALEEL to SHAIKH SANA. NT-36489

★I, GONA UMADEVI, W/o. Ponugoti Narsimha Rao, R/o. Plot No. 98, Indraprastha Colony, Hastinapuram, Ranga Reddy Dist.-500 068, Telangana. Changed My Name as PONUGOTI UMA. NT-325767

LOST

★I, Mrs. GADDAMEEDI KEERTHI, W/o. Rohith Goud, R/o. #16-6-120/8/2, Osmanpura, Thumbay Hospital, Chadarghat, Saidabad, Hyderabad-500 024. I have Lost My Original Passport bearing No: V3210675, while I was traveling Bus from Dilshukhnagar to Hayathnagar on 16/07/2024. If anyone found, please Call me: 90302 43791. NT-326043

★I, THAKUR S SHAILENDER SINGH, R/o. 3-931/74, Gayatri Nagar, Ayyappa Colony, Dammaiguda, Medchal Dist. Lost My Original Copy Vijay Mechanical Engineering Works, (Agreement of Exchange of Premises) while travelling from ECIL to Dammaiguda in bike on 16/07/2024. If anybody found, please Cont: 9246364441. NT-325897

★We, JALIMANCHI UMA RANI, W/